ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 21 ఆగస్టు, 2025 | పేజీలు :08

# అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష



**ప్రజాపక్షం/కరీంనగర్:** హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో బుధవారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు తదితరులు హాజరయ్యారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించినట్లు రాజేందర్ రావు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల కల్పన రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించినట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు రూపోందించుకొని ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి విడుదల చేయకుంటే

# మరో ఉద్యమం ఖాయం

### బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు, తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయాల ముట్టడి చేపట్టారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేల్లు కావస్తున్నా ఇప్పటివరకు స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమేనన్నారు. గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 105కోట్ల పైచిలుకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నందున కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారని, కాలేజీ యాజమాన్యాల బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు ఇవ్వలేక విద్యార్థులపై భారం మోపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్‌పై చదువుకునే విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడడం తగదన్నారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు లెంకల అనిల్ మాట్లాడుతూ బకాయిలను విడుదల చేయకపోతే కలెక్టరేట్, మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగర అధ్యక్షుడు నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నల్లగోని శ్రీనివాస్ తదితరులున్నారు.

# తల్లి పాలే శ్రేయస్కరం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శిశువులకు తల్లి పాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు వివరించారు. ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి,డీఎమ్అండ్ హెచ్ఓ డా.రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను సక్రమంగా ఇవ్వండి



**ప్రజాపక్షం/చెన్నూరు :** నియోజకవర్గంలో ఎరువుల కొరతతో రైతులు తీవ్ర అవస్థలు పడుతుండగా కోటపల్లి సొసైటి అధికారులు నిరుపేదల రైతులకు మొండిచేయి చూపిస్తూ బడా బాబులకు ఇష్టానుసారంగా ఎరువులు పంపిణి చేయడంపై జిల్లా వ్యవసాయాధికారి ఛత్రు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కోటపల్లి సొసైటి ఎరువుల గోదాము వద్ద యూరియా పంపిణిని చెన్నూరు ఏడీఏ ప్రసాద్‌తో కలిసి ఆయన సందర్శించారు. వ్యవసాయాధికారుల కళ్లుకప్పి కొందరు వ్యక్తులకు అధికంగా తయూరియా పంపిణి చేస్తున్నట్లు ఆయన గుర్తించారు. రైతుల ఎదుటే సొసైటి సిబ్బంది వారి తీరు మార్చుకోవాలని హెచ్చరించడంతో పాటు అవసరం అయితే సొసైటి సీఈఓ రాజు నాయక్‌ను విధుల నుండి తొగించాలని ఏడీఏ ప్రసాద్‌ను ఆదేశించారు. కోటపల్లి మండలంలోని పంట పొలాలకు దాదాపు పదమూడున్నర మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 80 శాతం యూరియా సొసైటి కేంద్రాలకు పంపిణి చేశామని, ప్రతీ ఒక్క రైతు పంటకు సరిపడా యూరియా అందించాలనిసూచించారు. ఎరువులు పక్క రాష్టానికి తరలి వెళ్తున్నాయనే సమాచారంతో సరిహద్దు ప్రాంతాల్లో తనిఖి కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎరువులు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామని ఆయన తెలిపారు. ఎరువుల వినియోగంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. తప్పుడు పద్దతిలో ఎరువులు తరలించే వారిని అడ్డుకోవాలని ఆయన కోరారు. ఎరువుల పంపిణిలో నిర్లక్ష్యం వహించి తప్పుడు పద్దతిలో ఎరువులు పంపిణి చేస్తే సహించబోమని, కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రు నాయక్ సొసైటి సిబ్బందితో పాటు కోటపల్లి ఏఈవో రాజ్‌కుమార్‌ను హెచ్చరించారు.

# యువతకు స్ఫూర్తి రాజీవ్

**ప్రజాపక్షం / ధర్మపురి :** రాజీవ్ గాంధీ యువతకు స్ఫూర్తి అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని నందీ చౌక్ వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హజరయి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారని, ప్రపంచంతో పోటీ పడే స్థాయికి భారత్‌ను చేర్చిన దూర దృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మత సామరస్యం కోసం సద్భావన యాత్ర చేపట్టారని కంప్యూటర్ యుగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిచ్చిన ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఐటీ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, కస్తూరి శ్రీనివాస్, సీపతి సత్యనారాయణ, సంగి ఆనంద్, నేదూనూరి శ్రీధర్, అప్పం తిరుపతి, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవి, గాజు సాగర్, బొంది లక్ష్మణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని అంశాల్లోనూ జగిత్యాల జిల్లా ముందంజ

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలకు సంబందించి అన్ని అంశాల్లో జగిత్యాల జిల్లా ముందంజలో ఉండాలని అందుకోసం సెర్ప్ సిబ్బంది జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి వరకు అలాగే జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల సభ్యులు కూడా కృషి చేయాలనీ జగిత్యాల జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సమాఖ్య సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతు సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించాలని, సాధా



రణ సంఘాలు, దివ్యంగ సంఘాలు, వయోజన మహిళా సంఘాలు, కిశోర బాలికల సంఘాలు 100% ఏర్పాటు చేయాలనీ అన్నారు. బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి రుణాలు, నాన్ ఫామ్, ఫామ్ కార్యక్రమాలు, టాస్ఉల్లాస్ కార్యక్రమాలు, ఓపెన్ స్కూల్ పరీక్షలు తదితర అంశాలపై జగిత్యాల జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ సమీక్ష సమావేశం నిర్వహించామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఎంలు విజయభారతి, రమేష్, ఎస్.ఎన్. ఆర్.యం. రామ్ నారాయణ, జిల్లా ఎపియంలు వి.గంగాధర్, హుస్సేన్, సి.సి. సత్యనారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఆమని, కొశధికారి హరిత, భాగ్య, జగిత్యాల జిల్లా మండలాల అధ్యక్షురాళ్లు తదితరులు హాజరైనారు.

## బర్త్‌డే గిఫ్ట్‌గా యూరియా బస్తా..

**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన యువరైతు ముక్కెర మధు పుట్టినరోజు వేడుకలు బుధవారం రోజున తోటి మిత్రులు నిర్వహించారు. అయితే పుట్టినరోజు సందర్భంగా మధుకు స్నేహితులు యూరియా బస్తాను బహుమతిగా అందించారు.యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, అందుకోసమే యూరి యా బస్తాను తమ మిత్రులు, రైతు మధుకు పుట్టినరోజు కానుకగా అందించినట్లు స్నేహితులు తెలిపారు.

## పందుల దాడిలో గొర్రె మృతి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్‌లో పందులు దాడి చేసిన ఘటనలో గొర్రె మృతి చెందింది. గ్రామానికి చెందిన అల్లంల రవి చెందిన గొర్రె తన కొట్టం వద్ద ఉండగా పందులు దాడి చేసి చంపి తిన్నాయి. పందులు బెడద ఉందని గ్రామస్తులు పలుమార్లు తెలిపినాఅధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మృతి చెందిన గొర్రె విలువ సుమారు 15000 వేల రూపాయలు ఉంటుందని,తమకు న్యాయం జరిగేలా చూడాలని రవి కోరాడు.ఈ ఘటనపై ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## మత విద్వేషాలకు పాల్పడొద్దు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రాబోవు గణేష్ చతుర్థి, మిలాద్ నబి పండగల సందర్భంగా అందరూ మతస్తులను పిలిచి సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. హిందూ, ముస్లీం కమిటీల నిర్వాహకులను పిలిపించి సూచనలు చేశారు.

## మహిళలకు ఉచితంగా శానిటరీ పాడ్స్ అందజేత



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత నళిని కాంత్ ఆధ్వర్యంలో మహిళలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేశారు. మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ ద్వారా సమకూరిన నిధులతో సానిటరీ నాప్కిన్స్ మిషన్ కొనుగోలు చేసి, మహిళలకు ఉపాధి కల్పిస్తూ, ఉత్పత్తయిన నాప్కిన్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.మార్కెట్‌కమిటీచైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపుశ్రీదేవి,కోడంఅరుణ,సామల రోజా, కోడం సుధా,సాగాల లత, మార్గం మంజులపాల్గొన్నారు.

## గుగ్గిల్ల రమేష్‌కు అభినందన

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి నేత దుగ్గ మహేందర్‌ఆధ్వర్యంలోనిర్వహించారు. బుధవారం పట్టణంలో అన్నదానం నిర్వహించారు. ప్రజాసేవలో గుగ్గిళ్ల రమేష్ ఎప్పటికీ ముందుండి నడిచే వ్యక్తి అని, ఆయన పంథా తమకు ఆద ర్శమన్నారు. నాయకులు ముదుంబై కార్తీక్, బండారి ఆంజనేయులు, సునీల్ తదితరులున్నారు.

## మా భూముల్లో నిర్మాణాలను అడ్డుకుంటున్నారు..



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి పట్టణం శాంతినగర్ నగర్ లో తాము కొనుగోలు చేసిన భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఐటీఐ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతినగర్ లో గతంలోనే డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు వారి స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే పట్టణానికి చెందిన రాంసింగ్, అతని కుటుంబీకులు, అనుచరులు ఆభూములు మావెనంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ స్వంత స్థలాన్ని ఇతరులకు అద్దెకు ఇస్తే కూరగాయలు దుకాణం ఏర్పాటు చేసుకోగా రాంసింగ్ అడ్డుకున్నాడని వాపోయారు. ప్లాట్ కొన్న వ్యక్తి ఖాళీగా ఉంచితే ఆభూమి మాదేనని అడ్డుపడుతున్నారని గోడ వెళ్లబోసుకున్నారు. ఖాళీ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించి కష్టపడి కొనుక్కున్న ప్లాట్లలో నిర్మాణాలకు అడ్డుపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆయన వెంట జి. క్రిష్ణారెడ్డి ఉన్నారు.

## భవిష్యత్ కార్యాచరణ కోసమే సిపిఐ మహాసభలు




**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్‌లో బుధవారం నుంచి 22 వరకు జీడిమెట్ల గాజుల రామవరంమహారాజాగార్డెన్స్‌లో జరగనున్నాయని, ప్రారంభం రోజున బుధవారం మహాసభల్లో పాల్గొనేందుకు సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆద్వర్యంలో జిల్లా సిపిఐ ప్రతినిధులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ మహాసభల్లో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, వివిధ సమస్యలపై చర్చించి తీర్మాణాలు చేయనున్నామని, గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపై, పార్టీ ప్రజాసంఘాల పని విధానంపై సమీక్షించుకుని భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధితో పాటు జిల్లాలో నెలకొన్న సమస్యలపై మహాసభలో తీర్మాణాలను ప్రవేశపెట్టనున్నామని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతినిధుల బస్సును సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొనగంటి కేదారి జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్, అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి , కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య తదితరులున్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు చిగురుమామిడి మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు సీతారాంపూర్ తాజా మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ వ్యవసాయ మంత్రితో పాటు బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇలాకాలో యూరియా కొరత ఏర్పడడం విడ్డూరమన్నారు. మంత్రులు రైతుల విన్నపాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే నాయకులు రైతుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



ఒక రైతుకు ఎకరాకు రెండున్నర బస్తాల యూరియా అందించడం జరుగుతుందని, మూడు,నాలుగు ఎకరాల భూమి ఉన్న రైతులకు రెండు బస్తాల యూరియా ఎలాసరిపోతుందనిప్రశ్నించారు.ప్రభుత్వం యూరియా కొరతను గుర్తించి తగినంత యూరియా అందించాలని కోరారు.సిపిఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య, సిపిఐ నాయకులు దున్నపోతుల ఐలయ్య, రాజయ్య, రైతులు, కార్యకర్తలు తదితరులున్నారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో

## ఒకరికి 3 రోజులు జైలు శిక్ష

**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ ఎస్ఐ సుధీర్‌రావు తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆవుల సంతోష్ (23), హనుమాండ్ల పల్లి , సుల్తానాబాద్ మండల్ అను వ్యక్తికి 242యంజి/100యంఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా, అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యూడిషీయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి.కరుణాకర్ ముందు హాజరుపరచగా అతని 03 రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలోని విస్డం విద్యా భారతి విద్యాసంస్థలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు గోపిక శ్రీకృష్ణ వేషధారణతో వచ్చి అందరిని ఎంతగానో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులచే ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఇటీవల ముదేపల్లి శంకరవ్వ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా వారి కుటుంబాన్ని కోలగాని సత్యం పరామర్శించారు. అనంతరం మృతులు కుటుంబానికి 25 కేజిల బియ్యం, 1000 రూపాయలు నగదును అదంజేశారు. కుటుంబసభ్యులు సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు నేరేళ్ల ప్రీనివాస్, సాయి, టి.అంజయ్య, జైనపురం సతీష్, రవీంధర్, సాగర్, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు

## బస్సుల కోసం ఆందోళన




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రభుత్వ బస్సులు సమయానికి నడవకపోవడంతో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ స్కూల్, కాలేజీలకు వెళ్లే సమయాల్లో బస్సులు తక్కువగా ఉండటం, సమయానికి రాకపోవడంతో ప్రతి రోజు ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని అన్నారు. పోలీసులకు విద్యార్థులకు మద్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో, సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులతో చర్చించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా డిపో మేనేజర్‌తో మాట్లాడించడంతో, సానుకూలంగా స్పందించిన ఆయన విద్యార్థుల డిమాండ్లను అంగీకరిస్తూ, మోడల్ స్కూల్‌కి ప్రత్యేక బస్సు కేటాయిస్తామని, పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సులు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అధికారుల హామీతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి బస్ డిపో ముందు ఆందోళన చేపడతామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యాక్షుడు మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# పార్టీ ఫిరాయింపు చట్టం రూపొందించిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్‌:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరాభవన్‌లో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి నివాళులు అర్పించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపోందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. కలిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో ఆనాటి ప్రధాని దేశ సమగ్రత సమైక్యత కొరకు పాటుపడుతున్న సందర్భంగా బలికావడం ఆ పరిస్థితులతో



దేశానికి నాయకత్వం వహించడానికి భవిష్యత్ ప్రధాని ఎవరు అని యావత్ ప్రజనీకం ఎదురుచుస్తున్న తరుణంలో రాజీవ్‌గాంధీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నవభారతానికి యువతకు ప్రాధాన్యత కల్పించేవిధంగా రూపకల్ప చేశారని అన్నారు. భారతేశాన్ని ఆధునిక యుగంలో ముందుకు తీసుకెళ్లడాన్ని ఆనాడే అడుగులు వేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని అన్నారు. త్యాగమూర్తులు మనకు ఆదర్శం కావడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వపడాలని ఇందిగాంధీ రాజీవ్‌గాంధీ ఆశయాలను కార్య రూపం దాల్పింపచేయడమే మనవంతు బాధ్యత భావించాలన్నారు. అనంతరం మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ అపాయం ఉన్న లెక్కచేయకుండా దేశ సమగ్రతకు సమైక్యతకు దేశంకోసం రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనిదన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గొప్ప ఆలోచనతోని కంప్యూటర్ యుగం యొక్క వ్యవస్థను సంస్కరణ చేయడం జరిగిందన్నారు. బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ంగాధీ అన్నారు. ఇందరాగాంధీ గరీబ్ హాటావో రాజీవ్‌గాంధీ యువతకు ఆదర్శంగా కంప్యూటర్ వ్యవస్థను ఇతర దేశాలకు ధీటుగా భారతదేశం ఉండే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు.

# యువతకు 18 సంవత్సరాలకే ఓటు కల్పించిన యోధుడు



**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీః** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సంధర్భంగా బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసి కార్యాలయంలో కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్‌తో పాటు పలువురు నాయకులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల ప్రసాద్, తదితర నాయకులు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికినివాళులర్పించారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నాయకులు యండి తాజుద్దీన్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, కృపాసాగర్, నిహాల్ అహ్మద్, కంకణాల అనిల్ కుమార్, కుర్ర పోచయ్య, వంగల విద్యాసాగర్, దన్న సింగ్, జీడి రమేష్, రజిత రెడ్డి, యనమల మంజుల, షబానా మహమ్మద్, జ్యోతి, ముల్కల కవిత, శిల్ప, జొన్నల రమేష్, దిండిగాల మధు, సుంకరి గణపతి, మూల జయపాల్, కుంబాల రాజ కుమార్, కర్ర రాజశేఖర్, షెహెన్నా, పడిశెట్టి భూమయ్య, కలీం, నూనె గోపాల్ రెడ్డి, అహ్మద్ అలీ, మేరాజ్, అబ్దుల్ రెహ్మాన్, మహమ్మద్ ఆమెర్, శ్రీనివాస్, అజయ్, గడప శ్రీను, తోట అంజయ్య, ఓరుగంటి ఆనంద్ ఉన్నారు.



**మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రం లోని సోనియా గుడి వద్ద బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో నిర్వహించి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు.మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశాన్ని సాంకేతిక విప్లవం ద్వారా ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా పునాదులు వేసి,అనేక రంగాల్లో దేశాన్ని ముందుంచి,దేశం కోసం ప్రాణత్యాగం చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ముత్యపు శంకర్,తిరుపతి, సంజీవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాక లక్ష్మణ్ ,రాజు,శ్రీకాంత్, అనిల్,మల్లేశం తది తరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి టౌన్ :** భారతదేశ యువత రాజీవ్ గాంధీ బాటలోనే నడవాలని పెద్దపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్‌గౌడ్ అన్నారు. బుధవారం రోజున పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 81 వ జయంతి కార్యక్రమాన్ని జరుపుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర



మంలో సురేష్ గౌడ్ , మైనార్టీ నాయకులు సయ్యద్ మసరత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువత రాజకీయంగా ఎదగాలని, ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని,దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు.స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,తూముల సుభాష్ రావు ,పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ ,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాగాలశ్రీకాంత్, కుమార్ యాదవ్, తాడూరిశ్రీమాన్, ఫణింద్ర భూపతి, తిర్రి శ్రీనివాస్‌గౌడ్, నదీమ్, మానుపాటి రవి, ఖాజా ,సాయి పాల్గొన్నారు.



**గొల్లపల్లి :** ఆధునిక భారత రూపకర్త ఐటీ విప్లవ పితామహుడు మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్,వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాస గంగాధర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు, మాజీ సర్పంచ్ లు ఈర్నాల రాజేశ్వర్, కసారపు అరవింద్ గౌడ్,పురంశెట్టి వెంకటేశం, రేవెళ్ళ సత్యానారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, అవునూరి శ్రీధర్, కస్తూరి హరికిరన్, శివరాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్ట ఎల్లయ్యా, రామ్మోహన్ రెడ్డి, రవి ,తుల్ల అజయ్, కస్తూరి నారాయణ ,గడప రవి, లాగపతి రెడ్డి, తాడురి సత్య నారాయణ,దేవరకొండ శ్యామ్ సుందర్, చింతల సత్యం, గురిజాల బుచ్చిరెడ్డి, నల్ల రాంరెడ్డి, సంగెం తిరుపతి, బెక్కెం గంగాధర్, బాదినేని రాజయ్యా,చెవులమద్ది గంగాధర్, సుదర్శన్,తూర్పతి అంజి, భీమా మహేష్,చెవులమద్ది గంగ మల్లు, కట్కూరి రామయ్య,తదితరులు పాల్గొన్నారు.



**ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతివేడుకలు నిర్వహించారు.ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.




**చొప్పదండిః** చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులుర్పించారు. ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, బండారి అఖిల్, మస్తాన్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**జమ్మికుంటః** రాజీవ్‌గాంధీ 80వ జయంతి సంధర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంటలోని గాంధీ చౌరస్తాలో వేడుకలు నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నేత దేశిని కోటి, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చారని, విదేశీ పెట్టుబడులు వంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాభివృద్ధికి బాటలు వేశారన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప శ్రీహరి, శ్రీపతి నాగరాజు, దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, సూర్య, కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, ముద్దమల్ల రవి, పంజాల అనిల్, ఎండి సలీం పాషా, పిడుగు భాగ్యలక్ష్మి , కుదాడి తిరుపతి, మర్రి రామ్ రెడ్డి, అశోక్ భాస్కర్, ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్, నరసయ్య తదితరులున్నారు.



**ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, , గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్, పెద్ది కుమార్, గొడుగు మానస, మీస రాజయ్య, బోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల సావమి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతె మహేందర్ తదితరులున్నారు.




**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘననివాళులు అర్పించి, సంబరాలు నిర్వహించారు. దేశంలో ఐటీ రంగానికి ఆజ్యం పోసిన మాన్యులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. క్లిష్ట సమయంలో ఇందిరా గాంధీ మరణానంతరం అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, నాయకులు గడ్డం నరసయ్య, ఎల్లే లక్ష్మీ నారాయణ, కల్లూరి చందన, మ్యాన ప్రసాద్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



**వేములవాడ టౌన్:** మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తిప్పాపూర్‌లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి, సమాచార విప్లవానికి బాటలు వేసిన దూరదృష్టి ఎప్పటికీ స్మరణీయమన్నారు. యువతకు ఆయన ఆలోచనలు ప్రేరణనిస్తాయని, ఆయన కలల భారతాన్ని సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, నామాల లక్ష్మి రాజు, ఇప్పపుల అజయ్, పీరు మహమ్మద్, నాగుల విష్ణు, దుర్గం పరశురాం, వస్తాది కృష్ణ, సాబీర్, నాగుల మహేష్, తోటరాజు, దాడి మల్లేశం,ఇన్నారంసాగర్,కట్కూరి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కోయల్ కారం మస్తాన్ వలి, రజాక్, అక్కడ పెల్లి నరేష్, షాహిద్, ఇర్ఫాన్, సాబీర్, కూర దేవయ్య అంబాటి చందు, సాయిని అంజయ్య, తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం విద్యార్థులను ఎంపిక చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. మొత్తం ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మార్కెట్ యార్డులో సాధారణ సమావేశం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల సమస్యలు, మార్కెట్ యార్డు అభివృద్ధి, సదుపాయాల విస్తరణ, పారదర్శకతతో సేవలు అందించే విధానంపై చర్చించారు. అలాగే రైతులకు తగిన రీతిలో మద్దతు ధర కల్పించడం, యార్డు పరిసరాల్లో శుభ్రత, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను మరింత మెరుగుపర్చే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ "రైతు బాంధవుల కోసం మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. వారి అభివృద్ధే మా ప్రాధాన్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దత్త కుమార్, పాలకుర్తి పరశురాం, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, షేక్ సాబీర్, చెరుకు శంకర్, కత్తి కనకయ్య, స్రవంతి, మానుపాటి పరశురాం, చీకొట్టి నాగరాజు, విద్యాసాగర్, సల్మాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా జిట్ట కుమార్



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా జిట్ట కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం యువజన సం ఘం సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నిట్టు మునేష్, క్యాషియర్ పెద్ది సంపత్, కార్యదర్శి బండారి రాజు, కార్యవర్గ సభ్యులు యముండ్ల జగన్, జిట్ట శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు జిట్ట కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, యువత ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణ కోసం కృషి చేస్తానన్నారు. సభ్యులందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కుల పెద్దలు, నాయకులు, యువజన సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర:**ష్ట్రంలోని గురుకులాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతూ మసకబారుతున్నాయని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బిసి గురుకుల పాఠశాలను బుధవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి విధ్యార్థులతో వివరాలు తెలుసుకుని మాట్లాడారు. నిర్వహణ పర్యవేక్షణ లోపం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, మధ్యాహ్న భోజనం అందజేసే ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా ఆహారం కలుషితమైన సంఘటనలు చోటు చేసుకుంటుండడం , విధ్యార్థులు మరణిస్తుండడం బాధాకరమన్నారు. గురుకులాల నిర్వహణలో ప్రభుత్వం ఒంటెత్తు పోకడ అనుసరిస్తూ తమ పంథాలోనే వెళ్తోందన్నారు. ఉపాధ్యాయులు, విద్యావేత్త, తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. గురుకులాల్లోని ఉపాధ్యాయులు స్థానికంగా ఉండడం లేదని, గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించడానికి విద్యాశాఖకు సంబంధించి పర్యవేక్షణాధికారులు అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. గత సంవత్సరం క్రితం ఇదే పాఠశాలను సందర్శించినప్పుడు కరెంటు వైర్లు కింద వేలాడుతున్నాయని తెలిసి అధికారులతో మాట్లాడితే వారం రోజుల్లో క్లియర్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులు సరిగా లేకపోవడంతో పాఠశాల్లో విధ్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని, ప్రభుత్వం ఇకనైనా గురుకులాలు, సంక్షేమ హాస్టళల్లోని సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

## నిబంధనలు విరుద్ధంగా డిజెలు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు

### డిజె నిర్వాహకులకు వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య సూచనలు



**ప్రజా పక్షం/ వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండల పరిధిలోని డి.జే యజమనులతో సమావేశం నిర్వహించి డి.జే యజమానుల తో వేములవాడ రూరల్ ఎస్ ఐ సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన, యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని, అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్దలతో వినాయక చవితి జరుపుకోవాలని కోరారు.

## ఆంగ్లభాషపై అవగాహన సదస్సు, చేతి రాత పోటీలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలో నగునూర్, మొగ్దుంపూర్ పాఠశాలలో విధ్యార్థులకు ఆంగ్లభాషపై అవగాహన సదస్సు నిర్వహించి చేతి రాత పోటీలను నిర్వహించారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విధ్యార్థులకు ఆంగ్లభాష ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆంగ్లబాష చేతిరాత పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విధ్యార్థులను ఎంపిక చేసి మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 25న మండల స్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కె.రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు తదితరులున్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న కాశెట్టి



**ప్రజాపక్షం / ధర్మపురి:**జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన కాశెట్టి పద్మ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి హైదరాబాద్ ఉస్మాని యా యూనివర్సిటి పరిధిలో పలు విభాగాలలో పిహెచ్‌డి పూర్తయిన వారికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వ ర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ, యూనివర్సిటి వైస్ చాన్సలర్ మొలుగూరి కుమార్ చేతులమీదుగా డాక్టరేట్ ప ట్టాలు పంపిణి జరిపారు. ధర్మపురి పట్టణానికి చెందిన ప ద్మ జగిత్యాల లోని సోషల్ వెల్ఫేర్ కాలేజిలో తెలుగు అ ధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా వి శ్వవిద్యాలయం ఆచార్య పి. వారిజారాణి పర్యవేక్షణలో వాసాల నర్సయ్య పరిశోధన అంశంగా కాశెట్టి పద్మ సా హిత్యం అధ్యయనం చేసి పిహెచ్‌డి పట్టా అందుకున్నా రు. ఈ సందర్భంగా పద్మను పలువురు అభినందించారు.

## తల్లి, కొడుకు అదృశ్యం .. కేసు నమోదు

**ప్రజా పక్షం /మల్యాల:** గృహిణి తన ఏడాదిన్నర కొడుకుతో అదృశ్యమైన ఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రము లో మంగళ వారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల ఒడ్డెర కాలానికి చెందిన గండికోట పూజ(21) కు కరీంనగర్ మండలం వడ్డేపల్లి గ్రామానికీ చెందిన ఆలకుంట చందు అనే వ్యక్తి తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది.వివాహం జరిగిన ఏడాది వరకు వారి సంసార జీవితం సాఫీగా సాగిపోయింది. అయితే గత సంవత్సరం నుండి పూజ దంపతుల మధ్య చిన్న, చిన్న మనస్పర్ధలు రావడం తో భర్త తో గొడవ పడి తన కొడుకును తీసుకొని తల్లిగారిల్లైన మల్యాల కు వచ్చి నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా తన కొడుకుని తీసుకొని ఇంట్లో నుండి వెళ్ళిపోవడంతో పూజ తల్లి సాయమ్మ వారి ఆచూకి కోసం చుట్టుపక్కల,బంధువుల ఇండ్ల లో వెతుకగా ఎక్కడ వారి ఆచూకి దొరకకపోయేసరికి పూజ తల్లి గండికోట సాయమ్మ మల్యాల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అదృశ్య కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన కొలిపాక చిన్న రాజేశం అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున విషయం తెలుసుకొని ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అనే సంకల్పంతో గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ,యువకులు ,గ్రామంలోని ప్రజలు దయ హృదయంతో తోచిన విధంగా జమ చేసిన రూ .72వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు . బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన దాతలకు మృతుడి కుటుంబ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య,మాజీ ఉప సర్పంచ్ వోడ్నాల అంజయ్య ,సింగిరెడ్డి మధుకర్ రెడ్డి ,బుర్ర తిరుపతి గౌడ్ ,కాసరపు అరవింద్ గౌడ్,సింగిరెడ్డి జలంధర్ రెడ్డి ,కళ్ళ రమేష్,అనసూరి చరణ్,అంకం ప్రభాకర్,అంకం గణేష్ ,కొలిపాక అనిల్ ,కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జువాలజీ విభాగంలో డాక్టరేట్ అందుకున్న రంగపేట వాసి

**ప్రజాపక్షం/ సారంగాపూర్:**హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటి 84వ స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్రో చైర్మన్ డా. నారాయణన్, ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ల చేతుల మీదుగా జువాలజీ విభాగంలో మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ఎనగందుల వెంకటేష్ డాక్టరేట్ అందుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో వన్య ప్రాణులు మీద యూనివర్సిటి జువాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్. పద్మజ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రధాన చేయబడినట్లు వెంకటేష్ తెలిపారు. డాక్టరేట్‌ను పొందిన వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ సప్తగిరి కాలనీకి చెందిన మంచికట్ల జనార్ధన్ భాగ్యలక్ష్మి కుమారుడు మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. హైదరాబాదులోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ యం.కుమార్, ఇస్రో చైర్మన్ నారాయణన్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు. శ్రీకాంత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ షబ్బీర్ అహ్మద్ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలోని క్లౌడ్ సెక్యూరిటీ అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా డాక్టరేట్ అందుకున్న శ్రీకాంత్‌ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి, కుటుంబ సభ్యులు సునీత, సహస్ర, దృవికలు , బంధుమిత్రులు అభినందించారు.

# పర్యావరణ శాస్త్రంలో పిహెచ్‌డి సాధించిన తొలి ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## డాక్టరేట్ పొందిన బివి.వర్మ



**ప్రజాపక్షం/భీమ్‌గల్:**పర్యావరణ శాస్త్రంలో బివి.వర్మ పిహెచ్‌డి సాధించి మన నిజామాబాద్ జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో నివాసముంటున్న ఉపాధ్యాయుడు బివి.వర్మ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. మంగళవారం 84వ కాన్వొకేషన్ కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్, ఉస్మానియా యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, వైస్ ఛాన్సలర్ కుమార్ హాజరై పట్టాను అందజేశారు. వర్మ పిట్లంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు, ఎపి రెసిడెన్సియల్ పోచంపాడ్ పాఠశాలలో 8వ తరగతి నుంచి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌ను పూర్తి చేసి కామారెడ్డి డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్య పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నిజాం కళాశాలలో పీజీ పూర్తి చేసి చదివి, ఐఎఎస్‌ఈ మాసబ్‌ట్యాంక్ కళాశాలలో బీఈడీ పూర్తి చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా 2001 డిఎస్సీలో ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేసి అదనపు పీజీ ఎం.ఏ ఇంగ్లీష్ వంటి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించారు. జిల్లాలో ఖానాపూర్, రెంజల్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయునిగా పని చేశారు. 2024 జూన్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తాను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ఉన్నప్పుడే పీహెచ్‌డీ అడ్మిషన్ తీసుకుని 2025 లో సైన్స్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకోవటానికి శ్రమించి పర్యావరణ శాస్త్రంలో పీహెచ్‌డీ సాధించారు. తన డాక్టరేట్ పరిశోధనలో న్యాల్కల్ చెరువులో లిమ్నాలజికల్ స్టడీస్ చేయడంతో నీటి నాణ్యత, భౌతిక రసాయనిక లక్షణాలు విశ్లేషించారు. జూప్లాంక్టన్ వైవిధ్యాన్ని అధ్యయనం చేసి వాటి సమూహ లక్షణాలు పర్యావరణ మార్పులతో ఉన్న సంబంధాన్ని గుర్తించారు. అదేవిధంగా ఇక్తియోఫానల్ (చేపల) వైవిధ్యంను సర్వే చేసి చెరువు జలచర జీవ వ్యవస్థలోని వైవిధ్యాన్ని పరిరక్షణ అవసరాన్ని వెలుగోకి తెచ్చారు. ఈ పరిశోధన ఫలితంగా విజయవంతంగా పీహెచ్‌డీ పట్టా పొందారు. గైడ్‌గా వ్యవహరించిన శైలజకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టా పొందిన వర్మను జిల్లా విద్యాధికారి అశోక్, పీఆర్‌టీయు అధ్యక్షులు మోహన్‌రెడ్డి, జిల్లా ప్రముఖులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీభవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**ప్రజాపక్షం /ఆర్మూర్ :**గాంధీభవన్‌లో బుధవారం వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశం నిర్వహించి మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కష్టపడి పనిచేసి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు పోవాలని దిశా నిర్దేశం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గాన్ని నా స్వంత నియోజకవర్గంగా చూసుకుంటానని కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా పనిచేసుకొని పరిష్కరించుకుందామని నాయకులకు భరోసా ఇచ్చారు. ఏమైనా సమస్యలుంటే ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరింపజేస్తానని నేను వినయ్ కుమార్‌రెడ్డి వెంట ఉండి పని చేసి పెడతానని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్‌ఇసాపల్లి జీవన్, మునిసిపల్ వైస్ చైర్మన్లు మున్ను బాయ్, మోత్కూరి లింగా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలి

**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :**తెలంగాణలో వివిధ మార్కెటింగ్ కమిటి శాఖ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం పెన్షన్లు జమ చెయ్యలేదని, ఇదేవిధంగా నెలల తరబడి ఉద్యోగుల పెన్షన్లు పెండింగ్‌లో ఉంటున్నాయని మార్కెటింగ్ కమిటి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బన్సీలాల్ అన్నారు. బుధవారం స్థానిక పెన్షనర్స్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్కెటింగ్ కమిటికి సంబంధించిన డబ్బు కోట్లదిరూపాయలు ప్రభుత్వం వద్ద ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రం నెలనెలా పెన్షన్లు చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకురావడం లేదన్నారు. మార్కెటింగ్ కమిటి ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలుచేయాలని, నెలనెలా పెన్షన్‌ను ట్రెజరీ నుంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, నాయకులు పూర్ణచంద్రరావు, బాలయ్య, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ సాక్షరత (ఉల్లాస్)పై ఒక్కరోజు శిక్షణ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:**కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంచిలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఉపాధ్యాయులు, స్వయం సంఘ సభ్యులకు నవభారత్ సాక్షరత కార్యక్రమం (ఉల్లాస్)పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వయోజన విద్య కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం అందరి బాధ్యత, ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘ సభ్యులు సమన్వయంతో పనిచేస్తే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని సూచించారు. అదే విధంగా జిల్లా కమ్యూనిటికి ఆఫీసర్ కటకం మధూకర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎంపిక చేసి కార్యకర్తల ద్వారా నిరక్షరాస్యులకు చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం వంటి ప్రాథమిక సామర్థ్యాలు నేర్పించాలన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులైన వయోజనులకు దూర విద్య విధానం ద్వారా పదో తరగతి పరీక్షలు రియంచే అవకాశం కల్పించి, వారిని పై చదువులకు వెళ్లేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రమేష్, జిత్తు నాయక్, ఉపాధ్యాయులు, స్వయం సంఘ వాలంటీర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండలి వారు నిబంధనలు పాటించాలి: పోలీసు కమిషనర్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**గణేష్ మండల్ల నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని, రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య అన్నారు. బుధవారం గణేష్ మండళ్ళ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేశారు. డిజెలకు ఎలాంటి అనుమతులు లేవని, విద్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షం సందర్భంగా మండపంపైన పాల్తిన్ కవర్లు వాడాలని, గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుంచి డబ్బులు బలవంతంగా వసూలు చేయరాదన్నారు. గణేష్ మండపాల వలన ఎవరికి , ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెనన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డిజె, డిజె మిక్సర్స్, హైఫిడిలిటి సౌండ్స్ సిస్టమ్స్, ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. కొద్దిమంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బిపి గలవారు, వయసు పైబడిన వృద్ధులు ఉంటారు, చదువుకునే విద్యార్థులకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇట్టి సౌండ్ 12 డెసిబుల్స్ దాటి ఉండరాదన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించాలని, లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోబడునన్నారు. డిజెలు పూర్తిగా నిషేధం, మైక్ పర్మిషన్ కోసం సంబంధిత ఏసిపిని సంప్రదించి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా ఆగకుండా వీది దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని, ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయినా మీ దగ్గర్లోని పోలీసులకు తెలపాలని, లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. అదేవిధంగా పోలీసు కంట్రోల్ రూం 87126 59700 కు తెలపాలన్నారు. విధిగా నిబంధనలు పాటిస్తు ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలన్నారు.

## సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్:**సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలని బుధవారం సిర్పూర్ పేపర్ మిల్స్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై అనంతరం నిలిచిపోయిందని 2024 నవంబర్‌లో ఆదిలాబాద్ డీసీఎల్ ద్వారా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినా ఆపై నిలిపివేశారని పేర్కొంది. 2025 మార్చిలో కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాల మేరకు డీసీఎల్‌ను రిటర్నింగ్ అధికారిగా నియమించి కార్మిక సంఘాలు అన్ని రికార్డులు సమర్పించినప్పటికి ఇప్పటి వరకు ఎన్నికలు జరగలేదని యూనియన్ జనరల్ సెక్రటరి కూశన రాజన్న తెలిపారు. గుర్తింపు సంఘం లేక పోవడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన ఆరోపించారు. కనీస సౌకర్యాలు లేకపోవడమే కాకుండా వార్షిక సెలవులపై కూడా కోత విధిస్తున్నారని తెలిపారు. గుర్తింపు సంఘం కోసం వెంటనే సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్రమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ నాయకులు గెడెంటికా నంద్, గుడిసెల కార్తీక్ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు శాంతియుతంగా జరగాలి :సిఐ

**ప్రజాపక్షం/మందమర్రి:**గణేష్ నవరాత్రులను శాంతియుత వాతావరణలో జరుపుకోవాలని సిఐ శశిధర్ రెడ్డి ప్రజలకు సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు, శోభాయాత్రలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మండల నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్ణయించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని, రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు వాడరాదని, డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పదన వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## విద్యుత్ స్తంభాలకు ఇష్టారీతిగా కేబుల్స్ కట్టరాదు :ఎఇ

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్:**తరచుగా జరుగుతున్న విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా నస్పూర్ పరిధిలోని కరెంటు పోల్‌లకు కట్టిన కేబుల్ టివి, ఇంటర్నెట్ కేబుల్‌లను కట్ చేసినట్లు నస్పూర్ ఎఇ రాంచందర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంబంధిత చర్యలను తీసుకుంటున్నామని అన్నారు. ఇంటర్నెట్, కేబుల్ నెట్ వర్క్ మరే ఇతర నెట్ వర్కులకు సంబంధించిన వారు కేబుల్‌ను విద్యుత్ స్తంభాలకు ఇష్ట రీతిలో కట్టరాదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ వారి అనుమతులతో కరెంటు సరఫరాకు ఏ విధమైన అంతరాయాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ తగిన పద్ధతిలో కేబుల్స్ కట్టుకోవాలని ఈ సందర్భంగా ఎఇ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ పాపోలాల్,లైన్‌ఇన్స్పెక్టర్‌ధరణిరమేష్, లైన్‌మెన్ సతీష్, కోటేష్ పాల్గొన్నా రు.

## బంగారు సాయిలుకు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు




**ప్రజాపక్షం/–నిజామాబాద్:** జిలా వాసి, సామాజిక సేవా కార్యకర్త బంగారు సాయిలుకు అమెరికా దేశానికి చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోలోసా వారు అంతర్జాతీయ అంబేద్కర్ వార్డును బహుకరించినట్లు తెలిపారు. బుధవారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు సాయిలు మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి టోలోసా యూనివర్సిటీ వారు అంబేద్కర్ పేరిట ఉన్న అంతర్జాతీయ అవార్డులు అందించడం ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ అవార్డు రావటంతో మరింత బాధ్యతలు పెరిగాయన్నారు. జీజీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి నేటి వరకు తాను చేసిన సేవల పేపర్ కటింగ్‌లను యూనివర్సిటీ ఆఫ్ టోలోసాకు పంపటంతో తనకు ఈ గుర్తింపు లభించిందన్నారు. జిల్లాలో ఈ అవార్డు సాధించిన వ్యక్తిని తాను ఒక్కడినేనని వెల్లడించారు. కార్యక్రమంలో కోనేరు సాయికుమార్, అశోక్, షేక్ హుస్సేన్, పింకి, కేశపల్లి రవి, సక్కి ప్రభంజన్ పాల్గొన్నారు.

## వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు



**ప్రజాపక్షం/నేరడిగొండ** :నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు సంవత్సరాల క్రితం ఫిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె బంధువైన శేఖర్,గోదావరి నది సమీపంలో ఆయన సెల్ఫోన్లో తీసిన వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తూ ఇబ్బంది పెట్టి బాధితురాలి పరువు తీయడం జరిగిందని సిఐ రాజు,ఎస్సై ఇమ్రాన్,తెలిపారు.బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు.

**నమ్మించి మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు**

నేరడిగొండ పోలీస్ స్టేషనులో బాధితురాలు ఫిర్యాదు మేరకు నమ్మించి మోసగించిన రత్నం అక్షయ్,పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని సిఐ రాజు ,ఎస్సై ఇమ్రాన్ ఖాన్,తెలిపారు.

## వడ్డేపల్లిలో విద్యార్థులకు బెంచీలు, కుర్చీల పంపిణీ




**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్, నిజామాబాద్, లయన్స్క్లబ్ ఆప్ ఎడపల్లి సంయుక్తంగా బెంచీలు, కుర్చీలను అందచేశాయి. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్యాంక్, క్లబ్ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐడిబిఐ బ్యాంక్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 20డ్యూయల్ డెస్కులు, మూడు టెబుల్ లు అందించగా, ఎడపల్లి లయన్స్ క్లబ్ నాలుగు కుర్చీలు, అలాగే విద్యార్థులకు ఫ్రూట్ జూస్ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ఐడిబిఐ బ్యాంక్ రిజినల్ మేనేజర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ అరవింద్, మండల విద్యాశాఖ అధికారి గాలప్ప హాజరయ్యారు. ఈ సహాయంతో విద్యార్థులు మరింత సౌకర్యవంతంగా చదువుకునేందుకు వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్చన, ఉపాధ్యాయులు సౌజన్య, ప్రవీణ్, ఎడపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో అక్రమ ఇసుక వాహనాల స్వాధీనం



**ప్రజాపక్షం/–ఎడపల్లి:**ఎడపల్లి మండలం మీదు గా బుధవారం ఎ లాంటి అనుమతులు లేకుండా బోధన్ నుంచి నిజామాబాద్ వైపు ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఐదు ఆటోలు, బోలెరో వాహనాన్ని పట్టుకున్నట్లు ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎలాంటి పత్రాలు లేని ఆరు ఇసుక వాహనాలను పట్టుకోవడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## మహాలక్ష్మీ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి ఆలయానికి కొత్త ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఈ నిర్మాణానికి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తమ నిధుల నుంచి రూ. 3లక్షలు కేటాయించారు. భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రహరీ గోడ నిర్మాణం ఆలయ భద్రతను పెంచుతుందని, అలాగే భక్తులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భద్రతకు నిధులు కేటాయించిన ఎంపీ అరవింద్కు గ్రామస్తుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణం త్వరలో పూర్తవుతుందని, ఆలయానికి కొత్త శోభను తీసుకవస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి గెంట శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ గౌడ్, నాయకులు బాలరాజ్ గౌడ్, రాజేందర్, కేదరినాథ్, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బుధవారం జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బుధవారం జిల్లా ఇంచార్జి మంత్రి కలెక్టరేట్లో అధికారులతో నిర్వహించిన సమీక్ష అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, ఎస్ సంపత్ కుమార్, మాట్లాడుతూ జర్నలిస్టులు చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనకూలమైన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి ఎస్ వేణుగోపాల్, వారణాసి శ్రీనివాస్,టియూడబ్ల్యూజే జిల్లా నాయకులు కృష్ణ రాజు, నగరారే తారు, అడప సతీష్,సురేష్ చారి, బిక్కజి, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు సలీం బేక్, జర్నలిస్టులు బాల శ్రీను, శ్రీధర్, మహేష్, రాధా కృష్ణా చారి, మిలిన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం..



**ప్రజాపక్షం/ఖానాపూర్** :ఖానాపూర్ మండల సీనియర్ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పడాల లక్ష్మి నారాయణ(జనం సాక్షి),గౌరవ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్(హన్స్ ఇండియా),వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిపురం నాగరాజు(టీవీ9),ప్రధాన కార్యదర్శి కోమటిపెల్లి వేణుగోపాల్(ఆర్ టీవీ),కోశాధికారి మదిరే శ్రీనివాస్(విశాలాంధ్ర),సహ కోశాధికారి అమంద శంకర్(సూర్య టౌన్),గౌరవ ముఖ్య సలహాదారులుగా కారింగుల వెంకటేశ్వర్లు (లోక్ జాగరణ్),సమన్వయకర్తగా మంత్ర రాజ్యం దేవేందర్(ప్రజా జ్యోతి),ఉపాధ్యక్షులుగా పల్లెర్ల శ్రీనివాస్(నమస్తే తెలంగాణ),బండపాటి సంతోష్(మన తెలంగాణ),అల్వాల శ్రీనివాస్(ముద్ర),అలీమ్(మెహేంగై ఉర్దూ),తిరుక్కోవెల ప్రవీణ్ (బిఆర్కె న్యూస్)ఊరే రాజేశ్వర్(సూర్య),తొవిటి శంకర్ (ఆంధ్రప్రభ రూరల్),సంయుక్త కార్యదర్శిలుగా చెట్పల్లి రాజు(ఈనాడు రూరల్),దండు సతీష్ (ప్రజాపక్షం),మహ్మద్ రఫీ(ధాబాంగ్ సహపత్ఉర్దూ),బద్దేనపల్లి గంగాధర్(జి తెలంగాణ న్యూస్),బుడికే మణికంఠ(ఏబి న్యూస్),సలహాదారులుగా లాండేరి రాజారాం (నవతెలంగాణ),గడ్డి నరేష్(ఈనాడు),దాత్రుక లక్ష్మ ణ్ (సాక్షి),తురాబొద్దిన్(లోక్ జాగరణ్),ప్రచార కార్యదర్శులుగా పరిమి హరికృష్ణ (మన తెలంగాణ టౌన్),తిరుకోవెల ఫణీంద్ర(జీ న్యూస్),కుక్కునూరి గంగాధర్(ప్రజా జ్యోతి రూరల్),లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా గోధురి రాజు(ప్రజాపక్షం),గోపాల కృష్ణ (తెలంగాణ కానుక),నల్ల రంజిత్ (ఆంధ్రప్రభ టౌన్),సుధాకర్ గౌడ్(ప్రతిపక్షం)సాయినితిన్(ఏబిన్యూస్ క్రైమ్),కారింగుల రిత్విక్ (మెగా 9) ,లాండేరి శ్రీనివాస్(ఐటు న్యూస్),జూనేత్ ఖురేషి(న్యూస్ 24),లనుఏకగ్రీవంగాఎన్నుకున్నారు.కార్యవర్గసభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూజర్నలిస్టులుసంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఏరువాక కేంద్రం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోనే కొనసాగించాలి

**ప్రజాపక్షం/ముధోల్** :వ్యవసాయ పరిశోధన ఏరువాక కేంద్రం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోనే కొనసాగించాలని బీజేపీ నాయకులు తాటివార్ రమేష్ ఒక ప్రకటనలో కోరారు.2020 వ సంవత్సరం ప్రారంభమైన ఏరువాక కేంద్రంతో ఇక్కడి రైతులకు ఎనలేని సేవిందించడం జరిగిందని అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి సైతం లభించిందని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అత్యధిక సాగుభూమి ఉన్న ముధోల్ లోనే ఏరువాక కేంద్రం ఉన్నట్లయితే శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండి రైతులకు పంటల ఉత్పత్తిపై రైతులకు సలహాలు,సూచనలు అందిస్తారని వెల్లడించారు.ఏరువాక కేంద్రాన్ని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రంగా మార్చి నిర్మల్ జిల్లా పరిసర ప్రాంతాలకు తరలించడానికి ఆదేశాలు జారీ చేశారన్నారు.ఇలా జరిగినట్లయితే ఇక్కడి రైతులకు,స్థానిక యువతకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గ కేంద్రం ఇప్పటికే అనేక రంగాల్లో వెనుకబడి ఉందని ఉన్న ఏరువాక కేంద్రం సైతం ఇతర ప్రాంతాలకి తరలించడం ముధోల్ పై చిన్న చూపు చూడడమేనని వాపోయారు.ఇట్టి విషయమై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్ష మేరకు ఏరువాక కేంద్రం ఇక్కడే కొనసాగించాలని ఉన్నతాధికారులకు విన్నవించారు.

## జవలా(కే) గ్రామ వాసికి డాక్టరేట్

**ప్రజాపక్షం/తానూర్:**మండలంలోని జవూల/కె),గ్రామానికి చెందిన మాధవరావు,ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మంగళవారం డాక్టరేట్ పట్టా అందుకొని గ్రామానికే కాకుండా మండలానికీ గౌరవన్ని తీసుకువచ్చారు.ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబం నుండి వచ్చిన ఆయన ఈ స్థాయి విజయాన్ని సాధించడం విశేషంగా నిలిచింది.జాజూల్వాడ్ రోహిదాస్గంగబాయి దంపతుల కుమారుడైన మాధవరావు,''మంజుల్ భగత్ కె ఉపన్యాసో మే ఆధునిక సమాజ్ కే యథార్థ ''అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు.ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ఇస్రో చైర్మన డా.నారాయణన్ చేతుల మీదుగా ఆయనకు పీహెచ్.డి పట్టా ప్రదానం చేయబడింది.ఈ పరిశోధనకు డా.సంగీత వ్యాస్ మార్గదర్శకత్వం వహించారు.రజక సమాజానికి చెందిన మాధవరావు,తానూర్ మండలంలో పిహెచ్డి పొందిన మొదటి వ్యక్తి కావడం ప్రత్యేకత.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధ్యాపకులు,సహచరులు,మిత్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాను.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం ఎంతో గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేశారు.మాధవరావు విజయంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది.మిత్రబృందాలు,బంధుమిత్రులు,గ్రామస్తులు ఆయనను ఘనంగా అభినందించి,మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి

**ప్రజాపక్షం/ముధోల్** :మండలంలోని బోరేగాం గ్రామంలో యాదవ కుల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధుల మంజూరుకు కృషి చేయాలని బోరేగాం గ్రామస్తులు బుధవారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.ప్రభుత్వం అన్ని సంఘాల ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో తమకు సైతం చేయూతనందించాలని తెలిపారు.దీనికి గాను సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా నిధులు మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు.అనంతరం గ్రామస్తులు మాజీ శాసన సభ్యులు విఠల్ రెడ్డి, మాజీ ఎంపిపి అఫ్రోజ్ ఖాన్కు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎంపిటిసిపోతన్న యాదవ్,సంజీవ్,బోరేగాం గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పండరి వెంకటి,పిరాజి,లక్ష్మ ణ్,సాయన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బెల్లంపల్లి** :హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో జరిగిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సభ్యులతో కలిసి హాజరయ్యారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కష్టాలు కార్మిక లోకం నుండి వచ్చిన ఆయనకే తెలుసునని వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయంగా నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మిక లోకానికి అండగా ఉంటారని అన్నారు.

## ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/నేరడిగొండ:**మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోతుగంటి లస్మన్న(37) చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై ఇమ్రాన్ ఖాన్,తెలిపారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు: జిల్లా కలెక్టర్,ఎస్‌పి




ప్రజాపక్షం/నిర్మల్ :నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా,సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశం లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ,ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు,సూచనలు,ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని,ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు.ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు.ప్రతిష్ఠాపనలు,నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు.జిల్లా,డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్మల్,బైంసా,ఖానాపూర్,పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని,శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.కేబుల వైర్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు.నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని,రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బారికేడింగ్ ఏర్పాటు చేయాలని,అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు.నిర్మల్,బైంసా,ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని,అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ,పోలీస్,మున్సిపల్,పంచాయతీ,వైద్య,ఆరోగ్య,విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు.ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు.ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందుస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు.ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఏఎస్పీ అవినాష్ కుమార్,రాజేష్ మీనా ,బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్,ఆర్డీఓ రత్న కళ్యాణి,బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్ ,వివిధ శాఖల అధికారులు,ఉత్సవ కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టుపల్లి,అందవెల్లి రోడ్డుకు మరమ్మతులు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :కాగజ్‌నగర్ మండలంలోని భట్టుప ల్లి అందవెల్లి ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి పూర్తిగా బురదమయ ంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులు, గ్రామస్తులు ఇటీవల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కో రుతూ రోడ్డుపై ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. విషయం తెలుసుకు న్న సిర్పూర్ మాజీ ఎంఎల్‌ఏ కోనేరు కోనప్ప చొరవతో రహదారికి మరమ్మతులు పనులు చేపట్టాలని ఆదేశించడంతో వెంటనే మాజీ చైర్మన్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అక్కడికి చేరుకుని జేసీబీల సహాయంతో రోడ్డుపై మొరం పోయించి రోడ్డుకు మరమ్మతులు పనులు చేపట్టారు. భట్టుపల్లి అందవెల్లి ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చినందుకు ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలు:రూరల్ సిఐ



ప్రజాపక్షం/ఎడపల్లి:ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్ఐ రమ పిలుపునిచ్చారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులతో గ్రామస్తులతో మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో తొమ్మిది రోజుల పాటు ఆనందంగా చూసుకోవాలన్నారు. తొమ్మిది రోజుల పాటు మండపాల వద్ద రాత్రి సమయాల్లో నిర్వాహకులు ఉండాలని సూచించారు. మండపాలకు విద్యుత్ శాఖ ద్వారా అనుమతి పొంది విద్యుత్ కనెక్షన్ ను పొందాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కోరారు. డిజె సౌండ్‌లకు ఎలాంటి అనుమతులు లేవని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా గ్రామంలో కలిసి జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

### డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్ ఇతర అనుమానితుల గుర్తింపు

### జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సిపివెల్లడి

ప్రజాపక్షం/నిజామాబాద్ :మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తుపదార్థాల నిరోధక కమిటీ జిల్లాస్థాయి సమావేశం జరగగా సీపీ సాయిచైతన్య సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి ఇక ముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసులపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణా చేసే వారిపై పీడీ యాక్ట్‌ను ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకంతో కలిగే దుష్ప్రరిణామాలపై ప్రజలను చైతన్యపర్చేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తిస్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానీకరమైన పదార్థాలను వినియోగిస్తూ తయారుచేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారముందని ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణాశాఖ కమీషనర్ దుర్గాప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వర్‌రావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిని శ్రీలత పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి




ప్రజాపక్షం/జన్నారం:భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను జన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇసాక్, పట్టణ అధ్యక్షులు దుమల్ల రమేష్, సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి ఇందయ్య, తదితరులు పాల్గొన్నారు.




తాండూర్ :భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఐబీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా, నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సాలిగామ బానయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ విష్ణు కళ్యాణ్, తాండూర్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, నాయకులు మాస వెంకటస్వామి, పాపయ్య, గట్టయ్య, పవన్, బాబా,రాజం, చాంద్‌ఖాన్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి:పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా వేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు పుల్లూరు లక్ష్మణ్, మాజీ ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్, నాయకుడు పైడిమల్ల నర్సింగ్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, ఉపాధ్యక్షులు కనకం రాజు, ఎండి సుకూర్, ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోతుకు ఉదయ్, బుర్ర ఆంజనేయులు, మంద తిరుమల, మహంతు అర్జున్, బండి శంకర్ గౌడ్, ఎండి చోటే మియా, రాయ భారపు కిరణ్, సంతోష్, భూమయ్య, రాజకుమార్, శ్రీనివాస్, దుర్గం ప్రభాకర్, తిరుపతి, గణేష్, లక్ష్మణ్, కిరణ్, సతీష్, సాయి, దేవేందర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.







ముథోల్:దేశంలో ఆధునిక సంస్కరణలకు ఆద్యం పోసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన స్వగృహంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశం ప్రపంచ దేశాలకు పోటీగా నిలిచిందంటే ఆయన చేసిన కృషియేనని వారి సేవలను గుర్తుచేశారు.సాంకేతిక రంగం లో మన దేశ యువత ఆవిష్కరణ దిశగా ముందుకు ళ్తోం దంటే ఆనాడు వారు తీసుకొచ్చిన సంస్కరణలే ప్రధా నమ ని పేర్కొన్నారు.వారి స్ఫూర్తితో యువకులు ముందుకెళ్లాలని కోరారు.ఈ కార్య క్రమంలో బైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫారూఖ్ అహ్మద్,మాజీ జిల్లా జడ్పీవైస్ చైర్మన్ రాజన్న,ముధోల్ మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్,ఎంపీటీసీ పోతన్న యాదవ్,రాజేశ్వర్,ఖలీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల ప్రభుత్వ సంచుల్లోనే సన్నబియ్యంపంపిణీ

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

సన్నబియ్యంతో పేదల కళ్ళల్లో ఆనందం

**ప్రజాపక్షం/జగిత్యాల:**రాష్ట్రంలోని రేషన్‌కార్డుదారులకి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పబోతుంది. జూన్, జూలై , ఆగష్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేశారు. దీంతో ఆగష్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చే నెల సెప్టెంబర్ నుండి రేషన్ బియ్యం తిరిగి పంపిణీ చేయనున్నారు. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ సంచులను ప్రభుత్వమే ఇవ్వనుంది. ఈ సంచుల్లో సన్నబియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ముద్రించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్ డీలర్లకు అందించినట్లు అధికారులు ద్వారా తెలిసింది. సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోనే రేషన్ తీసుకునే వారికి సన్నబియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన సంచులను కార్డుదారులకు ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ సంచులపై సీఎం రేవంతరెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫోటోలతో పాటుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటో కూడా ఉండేలా ముద్రించారు. ఈ సంచి మీద ఇందిరమ్మ అభయహస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలను కూడా ముద్రించిన బ్యాగులతోనే సెప్టెంబర్ నెల రేషన్ బియ్యం ఇవ్వనున్నారు. దీంతో రేషన్ కార్డు దారులకు ఇంటినుండి స్వంత బ్యాగులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించే బ్యాగుతోనే బియ్యం తీసుకురావడం సులభతరం అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.






**ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం**

**చింతల నిర్మాలారెడ్డి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు**

ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మాలా రెడ్డి న్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందన్నారు. సెప్టెంబర్ నెల నుండి లబ్దిదారులు రేషన్‌బియ్యం తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని నిర్మాలారెడ్డి చెబుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**సన్నబియ్యాన్ని సంబరంగా తింటున్నారు**



**వేముల సుభాష్..**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని అందరూ సంబరంగా తింటున్నారని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఎస్టీ ఎస్సీ మైనార్టీ వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు నిత్యం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. సన్నబియ్యంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, దాంతోపాటు సెప్టెంబర్ నుండి రేషన్ తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని, రేషన్‌కార్డు దారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మతసామరస్యాలకు ప్రతీక గణేష్ ఉత్సవాలు

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/మెదక్:** మెదక్ జిల్లాలో మతసామరస్యాలకు ప్రతీకగా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పర్యావరణహితం కోసం మట్టి గణపతులను వాడాలని, గణేష్ మండపాల వద్ద డిజె సౌండ్ నిషేధించడం జరిగిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగ రావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి డీఎస్పీలు సంబంధిత జిల్లా అధికారులు తాసిల్దార్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు గణేశ ఉత్సవాలకు సంబంధించి ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు, గతంలో ఏర్పడిన సమస్యలు, ఇంకా మెరుగైన ఏర్పాట్లపై స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలన్నారు. ఈనెల 27 నుంచి జరిగే గణేష్ ఉత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినాయక విగ్రహాలు ఎత్తు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపాలిటీ పోలీస్ సమన్వయంతో జిల్లాలో గణేష్ మండపాల ఏర్పాటు ప్రదేశాలను ముందే గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. గణేష్ విగ్రహాలు నెలకొల్పేటప్పుడు, విగ్రహాల నిమజ్జనం చేసేటప్పుడు ఊరేగింపు చేయు విషయాల్లో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా విద్యుత్ అధికారులు ప్రణాళిక బద్ధమైన చర్యలు చేపట్టాలన్నారు. వైన్ షాపులు బందు పెట్టే విషయంలో ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ జిల్లా పంచాయతీ శాఖ ద్వారా శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రతి మండలంలో గ్రామాలలో జరిగే వినాయక మండపాల సమగ్ర సమాచారం పంచాయతీ సెక్రటరీలు ప్రణాళిక పొందించాలని సూచించారు. నిమజ్జనం రోజున అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని ఆదేశించారు. గుంతలు పడిన రోడ్లను మరమతులు చేయించాలని తెలిపారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టణ ప్రధాన రహదారితో పాటు గణేష్ మార్గ్‌ను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు.ఉత్సవాల నిర్వహణపై ఆర్డీవోలు డీఎస్పీలతో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని, పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలను పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారి చూడాలని, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు, బోర్డుకు చిన్న చిన్న గుంతలు పూడ్చడం వంటి వాటిపై దృష్టి సారించాలని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించేలా చూడాలన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు విషయంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత కల్పిస్తుందని నిమజ్జన సమయంలో భక్తులు సమన్వయం పాటించాలని పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తాసిల్దారులు,ఉత్సవ కమిటీసభ్యులుతదితరులు పాల్గొన్నా రు.

## భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మెదక్ జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉంది

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** జిల్లాలో భారీ వరద ప్రవాహ ఉధృతి వలన నష్టం వాటిల్లిన వాటిపై తాత్కాలిక మరమ్మతులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ అల్లాదుర్గ్ మండలంలో పర్యటించి మండల కేంద్రంలోని బట్టికుంట తెగిపోయిన కట్టను పరిశీలించి అనంతరం చిల్వర్ గ్రామంలోని చెరువు కట్టను ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది అన్నారు. వర్షాలు వరద నీటితో లోతట్టు నీరు చేరిందని, అల్లాదుర్గ్ మండలంలో వర్షపాత నమోదు వివరాలు, వరద ప్రవాహ ఉధృతికి కోతకు గురైన రోడ్లు, చిలువూర్ చెరువు కట్టకు సంబంధించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంకా ఆరంజ్ అలర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ తెలిపారు. చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్లు కోతకు గురైన దగ్గర,ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన దగ్గర ఉపయోగించుకొని పునరుద్ధరించాలని ఆదేశించారు. లో లైన్ కాజ్‌వేలు పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో చంద్రశేఖర్ ఇరిగేషన్ ఏఈ స్రవంతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/పాపన్నపేట :** సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు పంతులు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్ ను బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని కోరారు. సీపీఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింద న్నారు. మహాధర్నాకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం సైతం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ యంఇ ఓ గుర్నాథ్ ,పాపన్నపేట పాఠశాల హెచ్ఎమ్ మహేశ్వర్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు అంజనాచారి, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశం,ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, నింగప్ప, కృష్ణకాంత్, మోహన్ రావు, రమేష్ శ్రీహరి, ఇందిర, రజిత తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు కిడ్నాప్.. ఆపై హత్య

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రానికి చెందిన పెగుడ మల్లవ్వ అనే వృద్ధురాలు మిస్సింగ్ కేసు పోలీసుల విచారణలో హత్య కేసుగా మారింది. గంగాధర మండల కేంద్రానికి చెందిన పెగుడ మల్లవ్వను ఈ నెల 16న సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు కారులో ఎక్కించుకుపోయారు. ఇట్టి విషయమై పెగుడ మల్లవ్వ కనబడట లేదని ఆమె తమ్ముడు ఈరవేణి రాయమల్లు గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మృతురాలు సోదరుని ఫిర్యాదు మేరకు ఎస్సై బి.వంశీకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మల్లవ్వను గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన గంగరాజు(30) , దేవుని సతీష్, దేవుని శ్రావణ్ అనే సహచరులు కిడ్నాప్ చేసి గంభీరావుపేట శివారులోని పెద్దమ్మ స్టేజీ వద్ద అడవిలో హత్య చేసి ఆమె శరీరంపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకుని పడవేసినట్లు విచారణలో బయటపడినట్లు ఎస్సై వివరించారు. ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించడం జరుగుతుందని ఎస్ఐ వివరించారు. ప్రధాన నిందితుడు గంగరాజు మరికొందరు సహచరులు పరారీలో ఉన్నట్లు ఎస్సై వివరించారు. రెండు సెల్‌ఫోన్లు, స్విఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆపరేషన్‌ను కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్‌కుమార్ ,చొప్పదండి సిఐ ప్రదీప్‌కుమార్, ఎస్సై బి.వంశీకృష్ణ, పోలీస్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## మహిళకు పాముకాటు



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండలంలోని అరకండ్ల గ్రామానికి చెందిన చర్ల రేణుక(40)ను బుధవారం పాము కాటు వేసింది. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం అరకండ్ల గ్రామానికి చెందిన చర్ల రేణుక తన భర్త కోటయ్యతో పొలానికి వెళ్లింది. అక్కడ కలుపు మొక్కలు పీకుతున్న సమయంలో అకస్మాత్తుగా పాము వచ్చి కుడి చేతి వేలికి కాటు వేసింది. అది చూసిన కోటయ్య వెంటనే 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది గూడూరు సతీష్ రెడ్డి, గోపీకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని రేణుకకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు.